


హైదరాబాద్. సికింద్రాబాద్. జంట నగరాల్లోని అందమయినరోడ్లలో ఒకటి రాష్ట్రపతిరోడ్. ఆంధ్రప్రదేశ్ మొత్తంలో రాష్ట్రపతి రోడ్ లాంటి రోడ్డు అరుదు. బ్రిటీష్ పరిపాలనలో కింగ్స్‌వేగా పిలవబడేది. స్వరాజ్యం వచ్చాక రాష్ట్రపతి రోడ్‌గా మారింది. భారత రాష్ట్రపతిగాని, ప్రధానమంత్రిగాని వస్తే ఆ రోడ్ మీద నుంచే వెళ్తాయి ఏర్‌పోర్ట్‌కి.

దాదాపు రెండున్నర మైళ్ళపైనే పొడవున్న ఆ రోడ్‌లో చాలా లిమిటెడ్ కంపెనీ బ్రాంచెస్ వున్నాయి. శ్యామలరావు ఓ లిమిటెడ్ కంపెనీ బ్రాంచ్ ఆఫీసులో స్టెనోగ్రాఫర్‌గా పని చేస్తున్నాడు.

శ్యామలరావు సీటు రోడ్డుమిదకి వున్న కిటికీకి పక్కనే. కుర్చీలో కూర్చుని, తెరచి వున్న కిటికీలోంచి బయటికి చూస్తే రోడ్డు చాలా భాగం కనపడుతుంది చక్కగా.

అందుకే శ్యామలరావుకి ఆ సీట్ అంటే చాలా ఇష్టం. తను షార్ట్‌హేండ్ నోట్ బుక్‌లో రాసుకున్న డిక్టేషన్స్ ఎక్కువగా వున్నప్పుడు బయటకి చూడటానికి వీలుండదు. కాని లెటర్స్ తక్కువగా వున్నప్పుడు మాత్రం మధ్య మధ్యలో కిటికీలోంచి రోడ్డుమీద తిరిగే మనుష్యులవంక, కార్లవంక చూస్తుంటాడు.

ఎంతసేపు చూసినా విసుగనిపించదు శ్యామలరావుకి. పెళ్ళయినా ఇంకా అమ్మాయిలవంక చూసే అలవాటు పోని వయసు శ్యామలరావుది.

అలా కిటికీలోంచి బయటకి చూడడం ఎప్పుడు అలవాటయిందో గుర్తులేదు శ్యామలరావుకి. కాని. తనకి తెలియకుండానే చాలా మంది గుర్తుండిపోయారు

ఎదురుగానే. సరిగ్గా కిటికీలోంచి కనబడుతుంది బస్‌స్టాప్. మారేడ్‌పల్లి క్లాక్ టవర్‌వైపు వెళ్ళే బస్సులు ఆగుతాయి అక్కడ. రోజు ఉదయం. మధ్యాహ్నం. సాయంత్రం దాదాపు అన్ని సమయాల్లో బస్ కొరకు ఎదురుచూస్తూ జనం నిలబడే వుంటారు ఆ బస్ స్టాప్‌లో. ఆ బస్ స్టాప్‌లో బస్‌కోసం ఎదురుచూస్తూ నిలబడే అందరి ముఖాలు పరిచయం అయిపోయాయి శ్యామలరావుకి. ఎవరు ఏ బస్‌లో ఎక్కుతారో. ఎప్పుడు వస్తారో. ఏ రకం దుస్తులు ధరిస్తారో. స్టూడెంట్సా,

వుద్యోగస్థులో అన్నీ తెలుసు శ్యామలరావుకి

ఉదయం సరిగ్గా తొమ్మిదిన్నరకి వచ్చే ఆ పంజాబీ అమ్మాయి. పదికి పది నిముషాలు తక్కువగా వచ్చే బటతలాయన. పదింటికి వచ్చే కవల పిల్లలు ఇద్దరూ మధ్యాహ్నం మూడు గంటలకి చేతులో పుస్తకాలతో ఇళ్ళకి తిరిగి వెళ్ళే నలుగురు కాలేజీ స్టూడెంట్స్. అప్పుడప్పుడు యూనిఫారంలో కనబడే మిలిటరీ జవాన్లు. ఎవరూ శ్యామలరావు కళ్ళలో పడకుండా బస్సువెక్కలేరు.

ఆ రోజు వుదయం తొమ్మిదిన్నరకి తన సీట్‌లో కూర్చుని మామూలుగా బయటకి చూశాడు శ్యామలరావు. ఓ కొత్త విషయం గమనించాడు శ్యామలరావు. బస్ స్టాప్‌కి సరిగ్గా వెనక వున్న ఇంటిపై మేడ భాగం రోడ్డుమీదకి స్పష్టంగా కనబడుతుంది. ఇన్నాళ్ళు ఆ భాగం ఆకుపచ్చ రంగు తలుపులు మూసివుండేవి. బయట 'టు లెట్' అన్న బోర్డు వేళ్ళాడుతూండేది ఇప్పుడు బోర్డ్ లేదు. తలుపులు దగ్గరికి వేసి వున్నాయి.

'బహుశా కొత్తగా ఎవరో అద్దెకు వచ్చి వుంటారు ఆ ఇంట్లోకి' అనుకున్నాడు శ్యామలరావు. మధ్యాహ్నంలోపల టైప్ చేస్తూ దాదాపు డజను సార్లదాకా నయినా చూశాడు తన సీట్‌లోంచి కనపడే ఆ మేడవైపు. తలుపులు మూసేవున్నాయి. తీసి లేవు.

సాయంత్రం అయిదు గంటలకు మళ్ళీ చూశాడు. బయట పిటగోడ మీదినుంచి ఓ నీలం రంగు చీర వేలాడుతోంది కొంచెం కిందకి తడి చీర. తలుపులు ఓరగా వేసి వున్నాయి. ఫేమిలీ పోర్షన్ అనుకున్నాడు శ్యామలరావు.

అయిదున్నరకి ఆఫీస్‌లోంచి బయటకి వస్తూ మేడమీదికి చూశాడు. చీర అలాగే వేలాడుతోంది. కాని ఎవరూలేరు బయట. రేపు కనపడవచ్చు. మారెడ్‌పల్లి బస్‌స్టాప్ వైపు నడిచాడు చకచకా. ఆ రోజు సినిమా ప్రోగ్రాం వుందన్న సంగతి గుర్తుతెచ్చుకుని.

మర్నాడు పదిన్నరకి చూశాడు శ్యామలరావు మళ్ళీ. ఆ మేడమీది పోర్షన్‌వైపు. తలుపులు వేసిలేవు. తీసే వున్నాయి. రోలర్‌లోంచి పూర్తిగా టైప్ చేసిన కాగితం తీసి కొత్తది ఎక్కిస్తున్నప్పుడల్లా బయటకి చూస్తూనే వున్నాడు శ్యామలరావు ఆ ఇంటివైపు. లీలగా ఓ ఆకారం కనపడ్డది తెరచివున్న తలుపులలోంచి. స్త్రీ.

మధ్యాహ్నం లంచ్‌కని బయటకి వచ్చాడు. గుమ్మం దగ్గరే ఆగిపోయాడు. ఎదురుగా మేడమీద నిలబడి వుంది ఓ అమ్మాయి గుమ్మానికి ఆనుకుని. విశాలమయిన రోడ్డుమీద పరిగెత్తుతున్న కార్ల వంక, బస్సులవంకా చూస్తూ నిలబడి వుంది.

దాదాపు రెండు నిమిషాలు అలాగే నిలబడిపోయాడు శ్యామలరావు ఆ అమ్మాయి వంకే చూస్తూ చాలా నాజూకుగా వుంది. పచ్చగా, కళగా వున్న గుండ్రటి మొహం. నుదుట తీర్చి దిద్దీ పెట్టుకున్న ఎర్రటి కుంకం బొట్టు. చెంపలమీద పడే నల్లటి జుట్టు.

చీరకొంగు వేసుకున్న తీరు. మొహం తీరుచూసి తెలుగువాళ్ళుకాదని గ్రహించాడు శ్యామలరావు. అరవ్వాళ్ళో కేరళ దేశస్థులో అయివుండాలి అనుకున్నాడు.

అప్రయత్నంగా ఆ అమ్మాయిచూపులు శ్యామలరావుమీదపడ్డాయి తననే చూస్తున్నాడని గ్రహించగానే వెంటనే లోపలికి వెళ్ళిపోయింది కంగారుగా.

టాజ్‌మహల్ హోటల్‌లో టిఫిన్ తిని మళ్ళీ ఆఫీస్‌కి తిరిగి వచ్చాడు రెండు గంటలకి. పని వత్తిడి ఎక్కువగా వుండటం వల్ల బయటకి చూడలేదు శ్యామలరావు. నాలుగున్నరకి చూశాడు బయటకి చీర ఆరేస్తోంది. కిటికీలోంచి తనవంకే చూస్తోంది ఆరేస్తూ. శ్యామలరావుని చూసి లోపలికి వెళ్ళిపోయింది వెంటనే.



విలాసిని

చిత్రం : నన్నం సువర్ణ, విజయవాడ

"కొత్తగా ఎదురుగా ఎవరో అద్దెకు వచ్చారే?" అన్నాడు శ్యామలరావు ఆఫీస్ బాయ్‌తో తిరిగొస్తున్నప్పుడు.

"అరవ్వాళ్ళులాగా వున్నారు. కొత్తగా పెళ్ళయి వచ్చారుట. ఆయన రిజర్వ్ బేంక్‌లో పనిచేస్తారుట" చెప్పాడు.

"నీకెలా తెలుసు?" అడిగాడు శ్యామలరావు.

"కిళ్ళీకొట్టువాడు చెప్పాడు. సిగరెట్లు తాగుతాడు ఆయన. సిగరెట్లు కొనేటప్పుడు అడిగినట్లున్నాడు."

'అయితే పెళ్ళయిందన్నమాట' అన్నాడు.

'ఎవరికి' అడిగాడు ఆఫీస్ బాయ్.

సమాధానం చెప్పలేదు శ్యామలరావు. బ్రష్ తీసుకున్నాడు టైప్‌రైటర్ తుడవడానికి.

మర్నాడు వుదయం పదకొండు గంటలకి బయటకి వచ్చింది ఆ కొత్తగా పెళ్ళయిన అరవమ్మాయి. సరిగ్గా రెండే రెండు నిముషాలు వుంది బయట నిముషమున్నరసేపు ఆ అమ్మాయి తనుకూర్చున్న కిటికీవైపే చూసింది.

చాలా అందంగా వుంది అనుకున్నాడు శ్యామలరావు. ఆ కళ్ళలో ఏదో అయస్కాంతం మనసుని అరెస్ట్ చేసే శక్తి. లోతుగా గుండెల్లోకి చూసే కాంక్ష వున్నాయి ఆ కళ్ళల్లో. ఆ రోజంతా మళ్ళీ కనపడలేదు ఆ అమ్మాయి. సాయంత్రం ఓ ముప్పై అయిదేళ్ళతను వచ్చి కుర్చీలో కూర్చుని రోడువంక చూడసాగాడు. క్రూరుడులాగా కనిపించాడు శ్యామలరావు కళ్ళకి.

వారం రోజుల్లోనే ఓ సంగతి స్పష్టమయింది శ్యామలరావుకి. ఆ క్రూరుడు ఆ అందాల రాకుమారికి భర్త. రాకుమారికి భర్త అంటే ఇష్టం లేదు. భయం విపరీతం. భర్త వుండగా రోడ్డువైపు రాదు. భర్తలేని సమయంలోనే వస్తుంది. వచ్చినా రెండు మూడు నిముషాలకంటె ఎక్కువసేపు వుండదు. కనీసం ఓ నిముషం సేపయినా తన సిట్ పక్కన వున్న కిటికీలోంచి తనవంక చూస్తుంది చూసి చూడనట్లుగా.

భర్తగాక ఆ ఇంట్లో ఓ అరవై ఏళ్ళ ముసలావిడ వుంది. కటూ, బొటూ తీరూ అంతా పక్కా అరవ్వాళ్ళ లాగానే వుంటుంది. అత్తగారు కావచ్చు. అమ్మ మాత్రం కాదు. అత్తగారన్నా భయమే.

ఆ రాకుమారి చాలా అమాయకురాలు. కొత్తగా కాపరానికి వచ్చింది తమిళదేశం నుంచి సికింద్రాబాద్‌కి. బహుశ తెలుగు రాదు. అందుకనే ఎవరితో మాట్లాడదు. చాలా నెమ్మదిగా మాట్లాడుతుంది. అప్పు

## కి టి కీ

డప్పుడు ఓ రాక్షసి గొంతు. డబ్బాలోరాళ్లు వేసి గిలకరించినట్టుగా వినబడుతుంది కోడలిని అరవంలో అత్తగారు తిడుతోంది అనుకుంటాడు శ్యామలరావు.

"కల్కి, కుముదం. ఆనంద వికటన్." ఈమూడే స్నేహితులు రాకుమారికి. చూపులతో శ్యామలరావుతో కలుస్తోంది స్నేహకాంచెం కొంచెం. శ్యామలరావు చాలాభాగం వూహించి తెలుసుకున్నాడు. ఏ పనీలేకుండా ఖాళీగా వున్నప్పుడు ఇదంతా.

"ఆ అరవ అమ్మాయికి కొత్తగా పెళ్ళయింది. వెంటనే కాపరానికి తీసుకువచ్చారు ఇక్కడికి. భర్త ఒట్టి కిర్కోటకుడు. తగని అనుమానంట వాడికి" చెప్పాడు ఆఫీస్‌బాయ్ శ్యామలరావుతో.

"నీకెలా తెలుసు?" అడిగాడు శ్యామలరావు

"పాన్‌షాప్ వాలా చెప్పాడు. సిగరెట్స్ కావాలంటే పైకి తీసుకెళ్ళాడట. రెగ్యులర్ కష్టమర్ కదా అని. చిన్న కుర్రాడిని పంపమన్నాట్ట-ఎప్పుడూ ఇంకి పైకి రావద్దన్నాడట."

"ఆ ముసలావిడ?"

"అత్తగారు, మంచిది కాదు చెప్పుకొట్టిస్తుందిట." శ్యామలరావు మనసులో ఓ విధమయిన జాలి పుట్టింది ఆ రాకుమారి మీద. ముఖ్యంగా అంత అందంగా వున్న ఆ అమ్మాయిని మొగుడు, అత్తగారు కలసి చిత్రహింస పెడుతూంటే మనసులో రగులుతోంది శ్యామలరావుకి. మానసికంగా ఓ విధంగా దగ్గరయింది ఆ అరవ అమ్మాయి శ్యామలరావుకి.

పదిహేను రోజుల తర్వాత ఓ రోజు ఆదివారం ఆఫీసకి వచ్చాడు శ్యామలరావు మిగిలిపోయిన నాలుగయిదు ముఖ్యమయిన ఉత్తరాలు టైప్ చేసేందుకు.

పదకొండు గంటలకి పోలీస్ విజిల్స్ వినబడితే. రెమింగ్టన్ రాండ్ ముందు నుంచి లేచి బయటకి వచ్చాడు.

ట్రాఫిక్ అంతా ఆగిపోయింది. తెల్లటి యూనిఫారం వున్న ట్రాఫిక్ పోలీసులు వున్నారు అడుగడుగునా. పోలీస్ విజిల్స్ వినపడుతున్నాయి.

రాష్ట్రపతి వెళ్తున్నాడు అనుకున్నాడు శ్యామలరావు. పోలీస్‌కారు వైర్‌లెస్ అమర్చిన అంబాసిడర్ సైరన్ వూదుకుంటూ దూసుకుపోయింది కళ్ళముందు నుంచి. అరవై మైళ్ళ స్పీడులో.

అప్రయత్నంగా పైకి చూశాడు శ్యామలరావు ముగ్గురూ నిలబడివున్నారు మేడమీద. రాక్షసి. రాకుమారి. క్రూరుడు—ముగ్గురూ. అందరి కళ్ళు రాష్ట్రపతి రోడ్ మీద వున్నాయి. రాబోయే ప్రెసిడెంట్ కారుకోసం ఎదురుచూస్తూ.

ముందు పైలట్ కారు. వెనకాల మోటార్ సైకిళ్ళ పైన యూనిఫారంలో వున్న పోలీస్ ఆఫీసర్లు, ఆ వెనకాల ప్రెసిడెంట్‌కారు. ఇంకా వెనకాల మరి కొన్ని కార్లు విపరీతమయిన వేగంతో....

శ్యామలరావు వైపు చూస్తోంది రాకుమారి. కొన్ని క్షణాలు అలాగే చూసి కనపడీ కనపడనట్లుగా చిరునవ్వు నవ్వింది.

పక్కనే నిలబడివున్న భర్తగాని, అత్తగారుగాని రోడ్డుమీద నిలబడివున్న జనంగానీ ఎవరూ గమనించ లేదు వాళ్ళిద్దరినీ. అందరి కళ్ళు కారులోని రాష్ట్రపతి మీద కేంద్రీకరింపబడి ఉన్నాయి.

కొన్ని క్షణాలు. అంతే. రాష్ట్రపతి వెళ్ళిపోగానే మళ్ళీ అంతా మామూలే. రోడ్డు పక్కన ఆగిపోయిన కార్లు, రిక్షాలు, సైకిళ్ళు, బస్సులు మళ్ళీ మామూలుగా బయల్దేరాయి

పైకి చూశాడు శ్యామలరావు. ముగ్గురూ లేరు. లోపలికి వెళ్ళిపోయారు. వుత్తరాలు పూర్తిచేసి ఆఫీస్ తలుపు తాళంవేసి బయటపడ్డాడు శ్యామలరావు.

తిరిగ్గా నడుస్తూ ఆలోచించసాగాడు. ఎందుకు నవ్వింది తనని చూసి? అసలు నవ్విందా, లేక కేవలం భ్రమా? నిజంగా నవ్వి వుంటే? తనంటే ఇష్టమా? ఏమో? కావచ్చు. అయితే ఏంచేయాలి?

సిగరెట్ వెలిగించి మళ్ళీ ఆలోచించసాగాడు, చాలా అందంగా వుంటుంది రాకుమారిలా. చిన్న వయసుదే. వాడెప్పుడూ బయటకి తీసుకురాడు సినిమాకి కూడా. ఇంట్లో మనశ్శాంతి లేకుండా చేస్తుంది అత్తగారు పంజరంలో చిలకలాగా జీవిస్తోంది.

పంజరంలోంచి బయట పడాలనుకుంటోందా? ఏమో? సహజం అనుకోవచ్చు. అందుకనే తనని చూసి నవ్విందేమో? అంటే తన సహాయం కోరుతుందా?

తన ఆలోచనా ధోరణికి తనకే నవ్వొచ్చింది శ్యామలరావుకి. కాని అది నిజమని అనుమానం. అనుమానంగా మొదలయి అది నిజమనే భావన ధృఢపడిపోయింది శ్యామలరావు మనసులో. ఆ రాక్షసుడి చేతుల్లోంచి బయటపడాలనుకుంటోంది రాకుమారి తన సహాయం కోరుతోంది.

ఎలా చేయగలడు? పెళ్ళయిపోయింది తనకి. లేకపోతే తప్పకుండా దగ్గరే వుంచుకునేవాడు. పెళ్ళయినా ఫర్వాలేదు. ఆ రాకుమారి తనకి దక్కితే చాలు. విడిగా ఇంకో ఇల్లు తీసుకుని వుంచుకోవచ్చు. తప్పకుండా వచ్చేస్తుంది. తను అన్ని ఏర్పాట్లుచేసి ఒప్పిస్తే.

మరి డబ్బు? తనకి నెలకివచ్చే జీతంతో మనసులోనే లెఖ్ఖ వేసుకున్నాడు పదిసార్లు. రెండు సంసారాలు పోషించగలనా, లేదా నని? పార్ట్ టైం జాబుకూడా ఏదయినా చూసుకోవాలి. ఇంక్రిమెంట్ అడగాలి బ్రాంచ్ మేనేజర్‌ని. నిన్న తను పేపర్‌లో చూసిన ఎడ్వర్‌టైజ్‌మెంట్‌కి అప్లై చేయాలి, ఎక్కువ జీతం వస్తుంది. బ్రిటిష్ కంపెనీ అయితే.

ఎట్లా ఆ రాకుమారికి తెలియచేయడం? తనకి అరవంరాదు.ఆ అమ్మాయికి తెలుగు రాదు. ఇంగ్లీష్‌కూడా రాదు. చదువుకున్నది లాగా లేదు.

అయిదోక్లాసు వరకు చదివి వుండచ్చు. థర్డ్‌ఫారంకంటె ఎక్కువ చదివి వుండదు. చదువుకున్నదయితే అలా పడివుండదు.

శ్యామలరావు మనసులో కొత్త ఆనందం చోటుచేసుకుంది. ఆ అమ్మాయిని వాళ్ళ కబంధహస్తాల్లోంచి విడిపించబోతున్నందుకు. ఆ రాకుమారిని రహస్యంగా తన దానినిగా చేసుకోబోతున్నందుకు.

సోమవారంనాడు చాలా నిరుత్సాహపడ్డాడు శ్యామలరావు. ఆ అమ్మాయి కనపడలేదు ఆ రోజంతా. మంగళవారం ఉదయం పదకొండున్నరకి పోలీస్ విజిల్స్ విని బయటకి వచ్చాడు. రాష్ట్రపతి ఆ దారిన వెళ్తున్నాడన్న దానికి గుర్తుగా ట్రాఫిక్ అంతా ఆగిపోయింది రోడ్డుమీద; సైరన్ వూదుకుంటూ పోలీస్ రేడియో వాన్ వెళ్ళింది. అంటే ఇంకో నిముషంలో రాష్ట్రపతి కారు వస్తుందన్నమాట.

పైకి చూశాడు, అత్తగారు, ఆ అమ్మాయిలు బయట నిలబడి వున్నారు. సరిగ్గా రాష్ట్రపతికారు వచ్చే సమయంలో శ్యామలరావు. కళ్ళలోకి చూసింది మేడమీదనుంచి ఆ రాకుమారి. చిన్నగా నవ్వాడు శ్యామలరావు. రెప్పలాల్చకుండా చూస్తూ.

సమాధానంగా, నవ్వింది ఆ రాకుమారి. అతి మధురంగా నవ్వింది. శ్యామలరావు మనసు సంతోషంతో పులకలు వేసింది. రాష్ట్రపతి కారు వెళ్ళిపోయింది. అయినా అటూ చూడలేదు. తనవంకే చూసింది ఆ రాకుమారి. భారత రాష్ట్రపతిని కన్నా తనని చూడాలంటేనే ఇష్టం ఆ రాకుమారికి?

చెయ్యి పటుకుని లోపలికి తీసుకు వెళ్ళింది రాక్షసి అకస్మాత్తుగా కోడలిని. చూసిందా తమని?

అందరితోపాటు తనుకూడా లోపలికి వచ్చి, తన సీట్లో కూర్చున్నాడు శ్యామలరావు. పనిమీద లేదు దృష్టి. మనసంతా అదోవిధంగా వుంది. చెప్పలేని సంతోషం. ఎలాగయినా వెంటనే రాకుమారితో మాట్లా

డాలి కాని ఎలా? ఎవరి ద్వారా? ఏ భాషలో?

టూర్‌లో వున్నంత కాలం శ్యామలరావు మనసు మాత్రం రాష్ట్రపతి రోడ్‌లో వున్న ఇంటి పై భాగంలో వున్న రాకుమారి చుటూనే తిరుగుతూంది.

తను కనపడకపోతే ఏమనుకుంటోందో తను వెళ్ళేదాకా అసలు వుంటుందో. లేకపోతే చెప్పకుండా తన పుటింటికి వెళ్ళిపోతుందో? ఆఫీస్‌బాయ్ ఆ సంగతి చెప్పకుండా వుండాల్సింది. చెప్పేశాడు. ఆ క్రూరుడు రాకుమారిని కొడుతూంటే తను చూసిన సంగతి చెప్పేశాడు. దేముడ దయవల్ల రాకుమారి వుంటే బాగుణ్ణు.

కొత్త ఆలోచనలు. కొత్త అనుభవం. ఎన్నడూ పొందని ఆనందం నెమరువేసుకుంటూ. రాకుమారిని తలచుకుంటూ కాలం గడిపాడు శ్యామలరావు.

మామూలుగా అయితే. తను కొట్టే లెటర్స్‌లో. ఎగ్రిమెంట్స్‌లో తప్పులు దొర్లకుండా చాలా జాగ్రత్త తీసుకునేవాడు అందులో కంపెనీ మేనేజింగ్ డైరెకర్‌తో టూర్ చేస్తున్నాడు ఆయన సెక్రటరీ సెలవు మీద వుండటంవల్ల. కాని ఇపుడు తప్పులు చాలా దొర్లుతున్నాయి. లెటర్‌కి నాలుగయిదు ఎక్స్‌లు పైనే వస్తున్నాయి మనసులో రేగే ఆలోచనలని కంట్రోల్ చేసుకోలేకపోతున్నాడు.

నెలా పదిహేను రోజుల తర్వాత హైద్రాబాద్ తిరిగి వచ్చాడు ఆంధ్ర దేశంలో మేనేజింగ్ డైరెక్టర్ బిజినెస కంట్రాక్ట్స్ ఎగ్రిమెంట్స్ పూర్తిచేయగానే.

మర్నాడు పుదయం ఆఫీస్‌కి రాగానే తన సీట్లో కూర్చుని కిటికీలోంచి బయటకి చూశాడు ఆ మేడమీదికి.


వ్ః తలుపులు వేసి వున్నాయి. అ రోజంతా చూస్తూనే వున్నాడు. రాక్షసి మాత్రం రెండు. మూడుసార్లు కనపడింది. రాకుమారి కనపడలేదు.

మర్నాడు సాయంత్రం మూడు గంటలకి షైపరిబ్బన్ మారుస్తూ బయటికి చూశాడు కిటికీలోంచి.

కనురెప్ప లేయకుండా. వూపిరిపీల్చటం కూడా మర్చిపోయి అలాగే ఆ మేడమీద భాగం వంక చూస్తూండిపోయాడు శ్యామలరావు. గుండెలు ఆగి మళ్ళీ కొట్టుకోసాగాయి.

ఎదురుగా రాకుమారి. అందాల రాకుమారికాదు ఇప్పుడు. భయంకరంగా వుంది మొహం. ఎర్రగా కమిలిపోయినట్లుగా ఉంది. కనుబొమలు లేవు. వికృతంగా వుంది. బాగా కాలినట్లుగా వుంది మొహం.

"ఏమిటి? ఏమయింది ఎదురుగా ఉన్న



"గీతలలో మాత"

చిత్రం : పుష్పాకపాటి తాతారావు

ఆ మేడమిద అమ్మాయికి?" అడిగాడు శ్యామలరావు ఆఫీస్ బాయ్‌ని, తనలో రేగే భావాలను అణచుకుంటూ.

"పాపం దుర్మార్గుడు" అన్నాడు ఆఫీస్ బాయ్

"ఏమయింది? ఏంచేశాడు?" ఆత్రుతగా అడిగాడు.

"నిజం ఆ భగవంతుడికే తెలియాలి. నెలమిద వారం అయిందనుకుంటాను. మేడమిద అంతా హడావుడిగా వుంటే వెళ్ళి చూశాము నేను. పాన్‌షాప్‌వాలా మరి కొందరు. నేలమిద పడుకుని వుంది ఆమె స్పృహతప్పి: కాలిపోయింది వళ్ళంతా. వాడు కిరసనాయిల్ పోసుకుని కాల్చుకుని చచ్చిపోదామని ప్రయత్నిస్తూంటే రక్షించానని చెప్పాడు అరవంలో. మాలో ఒకడికి అరవం వచ్చు. కిరసనాయిల్ వాసన. మాంసం కాలిన వాసన అక్కడంతా."

"తర్వాత?"

"ఆస్పత్రిలో చేర్పించాము. మర్నాడు దాకా తెలివిరాలేదు. డాకర్ మత్తు యింజక్షన్ ఇచ్చాడనుకుంటాను. హాస్పిటల్ లోనే వుంది. రెండు రోజులయింది తిరిగి వచ్చి."

"ఎందుకు కాల్చుకుందిట?"

"నిజం భగవంతుడికే తెలియాలన్నా నుగా. కొంతమంది వాడే కాల్చి చంపాలని చూశాడంటారు. కొంతమంది ఆ అమ్మాయే వాళ్ళబాధ భరించలేక కాల్చుకుని చచ్చిపోదామనుకుందంటారు. తర్వాత వాళ్ళు చెప్పటం స్టవ్ అంటిస్తూంటే ఒళ్ళు అంటుకుందని చీరకాలి."

"దుర్మార్గుడు. వాడే కావాలని కాల్చి చంపుదామనుకుని వుంటాడు" అన్నాడు శ్యామలరావు పళ్ళు పటపటా కొరికి.

"పాపం, చాలా మంచిదిట" అన్నాడు ఆఫీస్ బాయ్ "నాకీ వెధవ టూర్ రాకపోతే ఇంత జరిగేది కాదు. అసలా నరకంలోంచి బయటపడి వుండేది ఈపాటికి."

విచిత్రంగా చూశాడు ఆఫీస్ బాయ్ శ్యామలరావు వంక.

"ఎలా?" అడిగాడు.

శ్యామలరావు సమాధానం చెప్పలేదు. కిటికీలోంచి బయటకి చూశాడు మేడ మీదకి. రాకుమారి కిటికీలోంచి శ్యామలరావువంక చూస్తోంది. కాని ఆ కళ్ళల్లో ఇదివరకటి మనసుని పలకరించి, గుండెల్లోకి చూడగల శక్తిలేదు. మొహంలో అమాయకత్వం. దీనత్వం కనపడటంలేదు. అసలేభావమూ లేదు మొహంమీద.

అప్రయత్నంగా లేచి నిలబడి కిటికీ తలుపులు మూసేశాడు శ్యామలరావు రాకుమారి మొహంమిదే.

"అదృష్టవంతురాలు. ఇప్పుడు ఇద్దరూ చాలా బాగా చూసుకుంటున్నారు ఆ అమ్మాయిని. ఇన్నాళ్ళు పడ్డ కష్టాలకి రెట్టింపు సుఖం అనుభవిస్తోంది" అన్నాడు ఆఫీస్ బాయ్.

శ్యామలరావు మౌనంగా మూసి వున్న కిటికీవైపు చూస్తూండిపోయాడు.

"అదంతా కాలిపోయింది. అనుమానం కూడా కాలిపోయి వుంటుంది." అన్నాడు కాస్సేపాగి.

"కిటికీ తలుపులు మూశారెందుకు?" అడిగాడు ఆఫీస్ బాయ్ వాటిని తెరవబోతూ.

"తెరవకు" అరిచాడు శ్యామలరావు బాధగా. కారణం ఆఫీస్ బాయ్‌కి తెలియకపోయినా. ఆ రాకుమారికి తెలియకపోయినా. అసలు శ్యామలరావుకే తెలియకపోయినా ఆ కిటికీకి తెలిసి వుండవచ్చు బహుశ.

నెల తర్వాత రాకుమారి వాళ్ళు ఖాళీచేసి కొత్తజంట వచ్చినా కిటికీ తలుపు తెరవలేదు శ్యామలరావు.

★

